
# తెలంగాణలో విశాలాంధ్రోద్యమం




విశాలాంధ్ర మహాసభ

www.visalandhra.org

# తెలంగాణలో విశాలాంధ్రోద్యమం

**పరిశోధన, సమాచార సేకరణ, సంకలనం : "చైతన్య"**

**రచనా సహకారం : చేగొండి రామజోగయ్య**

## విశాలాంధ్ర మహాసభ

www.visalandhra.org

ప్రథమ ముద్రణ : 2012

ప్రచురణ : విశాలాంధ్ర మహాసభ

ప్రతులు : 5000

వెల : 20/-

**Visalandhra Mahasabha**
Post Box No. 1359,
Humayun Nagar Post Office,
Hyderabad - 500 028.




## విశాలాంధ్ర మహాసభ

- రాష్ట్ర సమైక్యతను పరిరక్షించడం మా పవిత్ర కర్తవ్యం అని భావిస్తున్నాం.
- రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలకు, భిన్న జీవన రంగాలకు చెంది ఆంధ్రప్రదేశ్ సమైక్యత కోసం అంకితభావంతో పనిచేస్తున్న వారంతా కలిసి విశాలాంధ్ర మహాసభను ఏర్పాటు చేసుకున్నాం.
- మన ఘన చరిత్రను, ప్రాచీన భాషను, సుసంపన్నమైన సంస్కృతిని కాపాడటం మా లక్ష్యం.
- భాషా ప్రయుక్త రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ ఏర్పడటానికి జరిగిన పోరాటంలో అగ్రభాగాన నిలిచిన "ఆంధ్ర మహాసభ" నాయకులు మాకు స్ఫూర్తిదాతలు.
- ఆంధ్రప్రదేశ్‌ను విభజించి, ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకోసం, దాదాపు దశాబ్ధ కాలంగా జరుగుతున్న ఆందోళనలకు అసత్య ప్రచారాలు, అభూత కల్పనలు మాత్రమే ప్రాతిపదిక అని మా అభిప్రాయం.
- దౌర్జన్యం, విధ్వంస కాండ, బెదిరింపుల కారణంగా తెలంగాణ ప్రాంతంలో సమైక్య వాదుల గళం వినిపించకుండా పోతోంది.
- వేర్పాటువాదులు చెప్పేవి చారిత్రక, సాంస్కృతిక వక్రీకరణలు, అసత్య ప్రచారాలు మాత్రమే అని తెలియజేసి, రాష్ట్ర సమైక్యతను కాపాడడం మా ముఖ్య ఉద్దేశ్యం.

# ముందుమాట - వెనకటి కాలం వాస్తవాలు

భారతదేశం స్వాతంత్ర్యం సముపార్జించిన అనంతరం ఆవిర్భవించిన తొలి భాషాప్రయుక్త రాష్ట్రం 'ఆంధ్రప్రదేశ్'. శ్రీయుతులు పొట్టి శ్రీరాములు, బూర్గుల రామకృష్ణారావు, కొండా వెంకటప్పయ్య, టంగుటూరి ప్రకాశం పంతులు, సురవరం ప్రతాపరెడ్డి, 'ఆంధ్ర పితామహ' మాడపాటి హనుమంతరావు, రావి నారాయణరెడ్డి, అయ్యదేవర కాళేశ్వరరావు ఇంకా మరెందరో ఉభయ ప్రాంతాలకు చెందిన, ఇప్పటికీ అందరికీ ఆరాధనీయులైన మహానేతల సమష్టి కృషి, త్యాగాల ఫలం ఈ రాష్ట్రం. అన్ని ప్రాంతాల తెలుగు ప్రజల చిరకాల స్వప్నమైన తెలుగు భాషారాష్ట్రం సాకారం ఆసన్నమైన తరుణంలో, నెహ్రూజీ ఆ అభిలాషను, సామ్రాజ్యవాదం, విస్తరణ ధోరణి ఇమిడి ఉన్న వ్యవహారంగా కొద్దిగా విమర్శించినమాట నిజమే. నిజానికి ఆయనకిగాని, జాతీయ కాంగ్రెస్ పార్టీకిగాని భాషాప్రయుక్తరాష్ట్రాల విధానానికి, సూత్రరీత్యా వ్యతిరేకత లేకపోయినా, ఏదో యధాలాపంగా చేసిన ఈ చిన్న విమర్శ, దురదృష్టవశాత్తు ఆనాటి అవకాశవాద భూస్వామ్య వర్గాలకి చెందిన కొందరు రాజకీయ వాదులకి మాత్రం తమ స్వార్థ, వర్గప్రయోజనాల సాధనకు ఒక చిన్న మార్గాన్ని చూపించింది. అయాచితవరమైంది. అప్పటి వరకు నిజాం ముష్కర పాలనలో మగ్గిన, హైద్రాబాద్ రాష్ట్రంలో భాగమైన తెలంగాణ ప్రాంతాన్ని మాత్రం, వేరుగా ఉంచాలన్న ఒక అసమంజసమైన కోరికను వెలిబుచ్చారు. అయినా వారికీ చిత్తశుద్ధిలేనందున, ఈ ప్రాంతం ప్రజలు విలీనాన్నే గాఢంగా కోరుకున్నందు వలన, వారి అసంబద్ధ ప్రతిపాదన ముందుకి సాగలేదు. ఆమోదయోగ్యం కాలేదు.

1950 నుండి పరిశీలిస్తే విభజనోద్యమం, అర్ధసత్యాలు, అసత్యాలు, అభూత కల్పనలు, అబద్ధపు గణాంకాలతో మాత్రమే నిండి ఉంటూ వచ్చింది. ఇంకో విడ్డూర సత్యమేమంటే విభజన వాదులు దాదాపుగా అందరూ ఒకప్పటి సమైక్యవాదులే! విభజనోద్యమ నేతలుగా అవతారమెత్తిన మన ఘనమైన నేతలందరూ, తమ స్వార్థ ప్రయోజనాల సాధన నిమిత్తం మాత్రమే, సమైక్య సిద్ధాంతానికి తిలోదకాలిచ్చిన వారేనన్నది గమనార్హం! ఉదాహరణకు 1969లో ప్రత్యేక రాష్ట్ర ఉద్యమానికి చేయూతనిచ్చిన కొండాలక్ష్మణ్, అప్పటివరకు, తర్వాతి కాలంలో కూడా సంపూర్ణ సమైక్యవాది. అలాగే కొండా వెంకటరంగారెడ్డి, మర్రి చెన్నారెడ్డి వంటి గత కాలపు మహానేతలూ అంతే. వర్తమానంలో విభజనోద్యమానికి సారథ్యం వహిస్తున్న కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు కూడా సమీప గతంలో సమైక్యరాగం ఆలపించినవారే! ఐతే ఈ విధమైన అవకాశవాద రాజకీయం, నైజాం తెలంగాణాకే పరిమితమని అనుకోవద్దు. కోస్తా, రాయలసీమ నేతలు కూడా సమయానుకూల

అవకాశవాద రాజకీయం చేసే వారనడానికి 1972లో ఉప ముఖ్యమంత్రి బి.వి. సుబ్బారెడ్డి, కాకాని వెంకటరత్నం వంటివారి చర్యలను, మాటలను ఉదహరించవచ్చు. నేడు కూడా తమ రాజకీయ అవసరాల కోసం ఆ ప్రాంతంలోని కొందరు నేతలు విభజనకు అనుకూలంగా మాట్లాడుతున్నారు, వ్యవహరిస్తున్నారు. ఏతావాతా 1950 నుండి పరిణామాల్ని పరిశీలిస్తే "అవకాశవాద స్వార్థ రాజకీయం" మాత్రమే ఇరు ప్రాంతాల్లోని విభజన వాదం యొక్క ఛోదక శక్తి అని స్పష్టంగా తెలుస్తోంది.

మిత్రుడు "చైతన్య" ఎంతో శ్రమించి, సేకరించిన పరిశోధనా సమాచారం, గత కొన్ని దశాబ్దాలుగా విభజన వాదులు ఏవిధంగా రంగులు మార్చి ప్రజలను ఏమర్చడానికి ఎన్ని అసత్యాలు, అభూత కల్పనలు ప్రచారం చేశారో కళ్లకు కట్టినట్లు విశదం చేయగల ఒక గొప్ప మేథోకార్యం. "చైతన్య" శోధించి, సేకరించిన, 1950 నుండి ఉన్న "వార్తా పత్రికల సమాచారం"తో బాటు, నేటి ప్రముఖ విభజన నేతలు (కే.సీ.ఆర్.)తో సహా రాష్ట్ర శాసనసభ రికార్డుల సాక్షిగా పలికిన సమైక్యవాక్కులు గత 60 సంవత్సరాల విభజన రాజకీయం యొక్క నిజ వికృత రూపాన్ని పాఠకులకు సమగ్రంగా స్పష్టంగా చూపిస్తుంది. ఈ సాంకేతిక సమాచారానికి, సమైక్య వాదానికి అనుకూలంగా వందలాది వ్యాసాలను నిరంతరంగా నిబద్ధతతో రాస్తున్న స్వతంత్ర పాత్రికేయుడు, విశ్రాంత బ్యాంకు అధికారి, చేగొండి రామజోగయ్య రచనా సహకారాన్ని అందించారు. ఈ పుస్తకం, 1956లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నైజాం తెలంగాణ ప్రజల అభీష్టానికి వ్యతిరేకంగా బలవంతంగా ఏర్పడిందన్న దుష్ప్రచారాన్ని తగు రుజువులతో ఆరేసి ఎండగడుతుంది. 1956లో విలీనానికి నైజాం తెలంగాణ ప్రాంతపు ప్రజలు ఎంత తహతహలాడేవారో నిరూపిస్తుంది. సమైక్య తెలుగు భాషా రాష్ట్ర ఆవిర్భావానికి, కొనసాగింపుకి, అప్పుడు, ఇప్పుడు, ఎప్పుడూ కోస్తా, రాయలసీమ, నైజాం తెలంగాణ ప్రాంతాల ప్రజల మద్దతు ఉందన్న నిజాన్ని తగు రుజువులతో సహా ఆవిష్కరిస్తుంది. నిర్ద్వంద్వంగా నిరూపిస్తుంది.

ఈ కీలక సమయంలో సమైక్య వాదానికి స్పష్టమైన, సంపూర్ణమైన మద్దతు పలకటం అన్ని ప్రాంతాల తెలుగు ప్రజల పవిత్ర కర్తవ్యం.

**నలమోతు చక్రవర్తి**

అధ్యక్షుడు

విశాలాంధ్ర మహాసభ

## ప్రథమ భాగం

# నాటి తెలంగాణ సమైక్య రాగాల వీణ

## 1 (అ) విలీనానికి రెండు రాష్ట్ర ప్రభుత్వాల అధికారిక అంగీకారం

ఢిల్లీ ముఖ్యమంత్రుల సదస్సు (22, 23 అక్టోబర్, 1955)లో విశాలాంధ్ర ఏర్పాటుపై ఏకాభిప్రాయం వ్యక్తం చేసిన హైదరాబాద్, ఆంధ్ర రాష్ట్ర ముఖ్యమంత్రులు.



## 1 (ఆ) తక్షణ విలీనానికి వినతి

రెండు రాష్ట్రాల ముఖ్యమంత్రులు విలీనం జాప్యం చేయవద్దని కేంద్ర ప్రభుత్వానికి విన్నవించారు.

# నానుడు వ్యవహారం వద్దని కేంద్రప్రభుత్వానికి విజ్ఞప్తి

న్యూ ఢిల్లీ అక్టోబర్ 22

విశాలాంధ్ర ఏర్పాటుకు హైదరాబాదు రాష్ట్రంలో ఎవ్వరూ విముఖులు కారనీ హైదరాబాదు నగరం రాజధానిగా ఆంధ్రరాష్ట్రం ఏర్పడటం తమ అభిమతమనీ హైదరాబాదు ముఖ్యమంత్రి రాష్ట్రాల ముఖ్యమంత్రుల సమావేశంలో చెప్పినట్లు తెలిసింది

హైదరాబాదు రాష్ట్రాన్ని విభజించాలని చేసిన సిఫార్సుకు తమ హర్షం తెలుపుతూ విశాలాంధ్ర ఏర్పాటుకు పెట్టిన 'గడువు సమస్య' ఏమంత గడ్డుసమస్య కాదని కూడా శ్రీ రామకృష్ణారావు అన్నారట

ఆంధ్ర ముఖ్యమంత్రి హైదరాబాదు ముఖ్యమంత్రి ఇద్దరూ విశాలాంధ్ర విషయమై దాదాపు ఒకేవిధమైన అభిప్రాయాలు వెల్లడించారని విశ్వసనీయంగా తెలుస్తున్నది ఆంధ్ర ముఖ్యమంత్రి, విశాలాంధ్ర నిర్మాణాన్ని నానుడు వ్యవహారం చేయడం హితకరం కాదని విజ్ఞప్తి చేశారట

ఆంధ్ర పత్రిక 24-10-1955

## 1 (ఇ) ఇద్దరు ముఖ్యమంత్రులలో ఏకాభిప్రాయం - విలీనానికి నాంది పలికిన బూర్గుల.

బూర్గులకు విశాలాంధ్ర విషయంలో భిన్నాభిప్రాయం ఉండేదన్న ప్రచారం పచ్చి అబద్ధం.


THE LARGEST CIRCULATED TELUGU DAILY.

Regd. No. M. 3938.
ANDHRA PRABHA, MADRAS.
సంపుటి: 18 సంచిక: 249
6 పేజీలు: వెల ఒక అణా
మద్రాసు: సోమవారం
24-10-1955

ఆంధ్రప్రభ

ఎడిటర్: నార్ల వెంకటేశ్వర రావు

ఆంధ్రరాష్ట్రం ద్వితీయ ప్రణాళిక

"విశాలాంధ్ర విషయమై విభిన్నాభిప్రాయాలు లేనేలేవు"

రాష్ట్ర ముఖ్య మంత్రుల సమావేశంలో గోపాలరెడ్డి, రామకృష్ణారావుగార్ల ఉద్ఘాటన

ఆంధ్రకు 75 లక్షల అదనపు ఆదాయం

విదర్భతోసహా ఉమ్మడి బొంబాయి రాష్ట్ర ప్రతిపాదన
-భిన్నాభిప్రాయ ప్రకటనలు

ఇప్పుడే విశాలాంధ్ర నిర్మాణం జరగడమా లేక 5 ఏళ్ల తర్వాతనా అనేదాన్ని గురించి విభేదాలున్నవని
హైదరాబాద్ ముఖ్య మంత్రి వివరణ

నెహ్రూకు దసరా కానుక

"తెలంగాణా వారిలో వున్న అనుమానాలు తీర్చడానికి ప్రయత్నిస్తాము": శ్రీ అల్లూరి ప్రకటన

(మన ప్రత్యేక ప్రతినిధి) న్యూఢిల్లీ, అక్టోబర్ 22—

తెలంగాణాను సత్వరమే ఆంధ్రరాష్ట్రంలో ఏలీనం చేయడం ద్వారా విశాలాంధ్ర నిర్మాణానికి, ఫజల్ ఆలీ కమిషన్ సూచించిన విధంగా అయిదు సంవత్సరాలు వేచివుండవలసిన అవసరం లేకుండానే చేయాలని హైదరాబాదు, ఆంధ్ర ముఖ్యమంత్రు లిద్దరూ నే డిచ్చట ప్రారంభమైన రాష్ట్రాల ముఖ్య మంత్రుల సభలో నొక్కి వక్కాణించినట్లు తెలుస్తున్నది.

ఆంధ్ర ప్రభ 24-10-1955

## 1 (ఈ) త్యాగధనుడు బూర్గుల స్పష్టీకరణ

## 'నేను మొదటినుంచీ విశాలాంధ్ర ఏర్పాటును కోరుకున్నాను' : బూర్గుల

హైదరాబాద్ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ బూర్గుల రామకృష్ణారావు అక్టోబర్ 28,1955న ఒక ప్రకటనలో విశాలాంధ్ర తక్షణం ఏర్పడాలని, ఎస్సార్సీ సూచించినట్లుగా ఐదేళ్ళ వ్యవధి అనవసరమని అభిప్రాయపడ్డారు.

తాను మొదటి నుండి విశాలాంధ్ర ఏర్పాటునే కాంక్షించానని చెబుతూ "హైదరాబాదు రాష్ట్రాన్ని విడగొట్టిన తర్వాత మిగిలి తెలుగు ప్రాంతం ఇతర తెలుగు ప్రాంతాలతో విలీనం కావాలని 1946 నుంచీ కూడా తాము అభిప్రాయపడుతున్నట్లు చెప్పారు".



ఆంధ్రపత్రిక

THE ANDHRA PATRIKA (WEEKLY EDITION) MADRAS సంపుటం 42 సంచిక 208 FOUNDER DESODHARAKA K NAGESWARA RAO ఆదివారం 30-10-1955 Reg. No M 7546 10 పేజీలు 2 అణాలు

# విశాలాంధ్ర తక్షణం ఏర్పడాలని శ్రీ రామకృష్ణరావు ప్రకటన

### ఆంధ్ర దక్షిణ సరిహద్దు కుశస్థలి నది

సత్యవేడు సభ అభ్యర్థన

### లేకుంటే రాజకీయాలు అస్థిమితమవుతవని హెచ్చరిక

ఉద్రేకరహితంగా ఆలోచించాలని హితవు

### వర్తక దార్లకు స్వస్తి

జీతాలపై పట్వారీల నియామకం

### విదేశాంగ మంత్రుల సభలో ప్రతిష్టంభన

జర్మనీ అట్లాంటిక్ మండలిలో చేరాలా లేదా అనే ప్రశ్నపై

సమితి నియమావళి సవరణ

అమెరికా-బర్మా-జపాన్ వాణిజ్య ఒప్పందం

ఆంధ్ర పత్రిక 30-10-1955

**1 (ఉ) తక్షణ విలీనానికి బూర్గుల పట్టుదల**

# లేకుంటే రాజకీయాలు అస్థిమిత



# మవుతవని హెచ్చరిక

## ఉద్రేకరహితంగా ఆలో చించాలని హితవు

హైదరాబాద్ అక్టోబరు 28 విశాలాంధ్ర వెంటనే ఏర్పడాలనీ, ఇందుకు అయిదారేండ్లు వ్యవధి అనవసరమనీ హైదరాబాదు ముఖ్యమంత్రి శ్రీ బూర్గుల రామకృష్ణరావు తమ అభిమతాన్ని అసందిగ్ధంగా వెల్లడించారు

హైదరాబాదును విడగొట్టిన తర్వాత తెలుగు ప్రాంత మంతా ఏకరాష్ట్రంగా వుండాలనే 1946 నుంచీ కూడా తాము అభిప్రాయపడుతున్నట్లు చెప్పారు

ఫజులాలీ సంఘం నివేదిక వెలువడిన తర్వాత శ్రీరామకృష్ణరావు దానిపై బహిరంగంగా తమ అభిప్రాయం వెల్లడించటం ఇదే మొదటిసారి పత్రికా ప్రతినిధులు వెళ్ళి ఈ విషయమై "మీ అభిప్రాయం ఏమిటో ఇంకా చెప్పరేమి" అని అడగగా వారు ఈ సంగతి చెప్పారు

## అమెరికా-బర్మా-జపాన్ వాణిజ్య ఒప్పందం

రంగూన్ అక్టోబరు 28 అమెరికా బర్మా, జపాన్లు ఒక త్రిముఖ వాణి

ఆంధ్ర పత్రిక 30-10-1955

**2 (అ) నిజానికి రెండు రాష్ట్ర ప్రభుత్వాలు విలీనానికి  అధికారికంగా అంగీకరించటానికి ప్రధాన కారణం, నాటి హైద్రాబాద్ రాష్ట్రంలో భాగంగా ఉన్న తెలంగాణా ప్రాంతంలో విశాలాంధ్రోద్యమం చిరకాలంగా, చాలా బలంగా, నిరంతరంగా జరగటం.**

**నాటి హైద్రాబాద్ రాష్ట్ర కాంగ్రెస్ నాయకుడు, జాతీయవాది శ్రీరామానందతీర్థ (తెలుగాయనకాదు) ఉవాచ – భాషా ప్రయుక్త రాష్ట్రాల విధానానికి అన్ని ప్రాంతాల ప్రజల సమర్థన.**

1950, ఫిబ్రవరి 13, 14 వ తేదీలలో విశాలాంధ్ర మహాసభ స్థాయీసంఘ సమావేశం వరంగల్‌లో శ్రీ అయ్యదేవర కాళేశ్వరరావు గారి అధ్యక్షతన జరిగింది. ఆ సమావేశాలకి శ్రీ యుతులు మాడపాటి హనుమంతరావు, టంగుటూరి ప్రకాశం, స్వామి రామానందతీర్థ, బూర్గుల రామకృష్ణారావు, కే.వీ.రంగారెడ్డి, బులుసు సాంబమూర్తి, అబ్దుల్ సలీం, కాళోజి మొదలైన ఉభయ ప్రాంతాల ప్రముఖులు హాజరయ్యారు.

ఆ సందర్భంగా ప్రసంగించిన హైదరాబాద్ స్టేట్ కాంగ్రెస్ అధ్యక్షుడు స్వామి రామానందతీర్థ, హైదరాబాద్ సంస్థాన విచ్ఛిత్తి భాషాప్రయుక్త రాష్ట్రాల నిర్మాణానికి ప్రస్తావన కావాలని, విశాలాంధ్రోద్యమం న్యాయమైనది, సహజమైనది అని, ఎనిమిది తెలంగాణా జిల్లాలు చేరనిదే ఆంధ్రరాష్ట్రం సమగ్రంకాదని అన్నారు.

**2 (ఆ) విశాలాంధ్రోద్యమాన్ని నేను హృదయ పూర్వకంగా బలపరుస్తున్నాను: స్వామి రామానందతీర్థ**

# నిజాం సంస్థాన విచ్ఛిత్తితో భాషారాష్ట్రాలకు నాంది

## స్వామీ రామానందతీర్థ విస్పష్ట ప్రకటన

### హైదరాబాద్ విశాలాంధ్ర రాజధాని కాదగునని, వర్తకులకు భయం తగదని శ్రీ బిందూ హెచ్చరిక

(ఆంధ్ర ప్రభ" ప్రత్యేక విలేకరి) వరంగల్, ఫిబ్రవరి 14—

"హైదరాబాద్ సంస్థాన విచ్ఛిత్తి భాషాప్రయుక్త రాష్ట్రనిర్మాణానికి ప్రస్తావన కావాలి" అని హైదరాబాద్ స్టేట్ కాంగ్రెస్ అధ్యక్షుడు స్వామీ రామానందతీర్థ నిన్న సాయంకాలం విశాలాంధ్ర మహాసభలో ప్రసంగించాడు. ఎనిమిది తెలంగాణాజిల్లాలు చేరనిదే ఆంధ్రరాష్ట్రం సమగ్రంకాదని ఆయన నొక్కి వక్కాణించాడు.

స్వామి రామానందతీర్థ నూతనాధ్యక్షుడు శ్రీ దిగంబరరావ్‌బిందుతోసహా నిన్న ఇక్కడికి వచ్చాడు. హైదరాబాద్ సంస్థానాన్ని భాషా ప్రయుక్తంగా విభజించాలనే తీర్మానాన్ని బలపరుస్తూ, స్వామీ రామానంద క్రిందివిధంగా అన్నాడు:—

"హైదరాబాద్ సంస్థానప్రజల రాజకీయార్థిక పరిస్థితులు నాకు తెలిసినంతవరకూ విభిన్నమైనవి. వీటిని స్థిరపరచడంకోసం సంస్థానాన్ని భాషా ప్రయుక్తంగా విభజించి పరిసర భాషా ప్రయుక్త ప్రాంతాలలో లీనం చేయడం అవసరం అనివార్యం. ఈ విచ్ఛిత్తి సహజమైనది, న్యాయమైనది కాగా విశాలాంధ్రనిర్మాణానికి తెలంగాణా జిల్లాలను మద్రాసు రాష్ట్రంలోని తక్కిన ప్రాంతాలను ఆయా భాషా ప్రయుక్త భాగాలలోనూ లీనం చేయాలి.

"విశాలాంధ్రోద్యమం న్యాయమైనది, సహజమైనది. దానిని నేను హృదయపూర్వకంగా బలపరుస్తున్నాను. ఈ ఉద్యమాన్ని మరింత బాధ్యతతో నిర్వహించాలని కోరుతున్నాను. కార్యక్రమంలో కొంత లోపం కనిపించినందున ఈ హెచ్చరిక చేయవలసి వచ్చింది. విభజన అన్ని వర్గాలకూ సంతృప్తికరంగాను, అత్యంత బుద్ధి కుశలతతోను జరగాలి. హైదరాబాద్ విభజన ఎప్పుడు జరుగుతుందో ఎలాజరుగుతుందో చెప్పలేను. హైదరాబాద్

ఆంధ్ర ప్రభ 15–2–1950

**(ఇ) విశాలాంధ్రకు కే.వీ.రంగారెడ్డి సమర్ధన**

# VISALA ANDHRA

## HYDERABAD MINISTER'S SUPPORT

WARANGAL, July 3.

The State Excise and Forest Minister, Mr. K. V. Ranga Reddy, today expressed himself in favour of integration of the 12 districts of Andhra and the eight districts of Telengana with the Nizam as the Rajpramukh of the so formed Andhra or Visalandhra State.

The formation of Visalandhra had become inevitable, he said, and stressed the need for closer co-operation and better understanding between the people of Andhra and Telengana. So far, he said, no joint efforts had been made by the Andhra and Hyderabad Congress leaders for the disintegration of Hyderabad State and for having Hyderabad City as the capital of the Andhra. Such efforts would be made after the new Andhra State had attained stability, he added—P.T.I.

ఇండియన్ ఎక్స్‌ప్రెస్ 8–7–1953

## 3 (అ) విలీనానికి హైద్రాబాద్ నగర కాంగ్రెస్ సమర్థన – విలీనం ద్వారానే నగర ప్రాముఖ్యత పెరుగుతుందని స్పష్టీకరణ. బూర్గుల ప్రతిపాదనకు హైదరాబాద్ నగర కాంగ్రెస్ చేయూత

### విశాలాంధ్ర ఏర్పడాలని హైదరాబాద్ నగర కాంగ్రెస్ ఏకగ్రీవ తీర్మానం

రెండు రాష్ట్రాలయితే అభివృద్ధి దెబ్బతింటుందని, హైదరాబాద్ నగరం తన ప్రాధాన్యత కోల్పోతుందని, ఆరేళ్ళ దాక విషయం తేల్చకుండా ఉంచవద్దని, వెంటనే విశాలాంధ్ర రాష్ట్రాన్ని ఏర్పాటు చేయాలని భారత ప్రభుత్వానికి విజ్ఞప్తిచేస్తూ హైదరాబాద్ నగర కాంగ్రెస్ కార్యవర్గం అక్టోబర్ 27, 1955న ఏకగ్రీవంగా తీర్మానించింది.

వారి మాటలలోనే

"ఇప్పటి సంస్థానంలో కన్నడ, మరాఠీ ప్రాంతాలు విడిపోయిన తరువాత చిన్న తెలంగాణ రాష్ట్రానికే ముఖ్యపట్టణంగా ఉంటే, హైదరాబాద్ నగరం ప్రతిపత్తి ప్రాముఖ్యం తగ్గడం మాత్రమేగాక, పౌరుల ఆర్థిక జీవనం బాగా దెబ్బతింటుంది. కాబట్టి, విశాలాంధ్ర సమస్యను ఆరేళ్ళ వరకూ తేల్చకుండా ఉంచక హైదరాబాద్ నగరాన్ని రాజధానికి, హైకోర్టుకు కేంద్రంగా ఆంధ్ర, తెలంగాణ ప్రాంతాలను ఇప్పుడే ఏకం చేయడానికి నిర్ణయించాలని ఈ కార్యవర్గంవారు భారత ప్రభుత్వాన్ని కోరుతున్నారు".


ఆంధ్రపత్రిక

THE ANDHRA-PATRIKA- MADRAS. సంపుటం 42 సంచిక 207 FOUNDER DESODHARAKA K. NAGESWARA RAO శనివారం 29-10-1955 Reg No M 1118 6 పేజీలు 1 అణా

విశాలాంధ్ర ఏర్పడాలని హైదరాబాదు నగర కాంగ్రెసు తీర్మానం

నూతన వ్యవస్థలో హోదా తగ్గుతుందని భయపడే ఉద్యోగుల ప్రాతికూల్యం

ఈజిప్టు-సౌదీ అరేబియా సైనిక ఒప్పందం

ఉభయ సైన్యాలకూ సమిష్టి అధిపత్యం

తెలంగాణా వాదులకు వినాయకరావు హితవు

'రెండురాష్ట్రాలయితే అభివృద్ధి దెబ్బతింటుంది'

మామూలు పద్ధతిలోనే పురపాలకుల ఎన్నికలు

లోగడ సంకల్పించిన మార్పుకు స్వస్తిచెప్ప నిర్ణయం

సందేహాల నివృత్తికి ముఖ్యమంత్రుల కృషి

ముందు చూపుగలవారందరూ తక్షణ విలీనానికి సుముఖులే

ఫిలిప్పీన్-యుగో స్లావ్ పోటీ

విశ్వనాదంగారి భూదానం

ఆంధ్ర పత్రిక 29–10–1955

**3 (ఆ) విలీనం కాకపోతే హైద్రాబాద్ దెబ్బతింటుందన్న నగర కాంగ్రెస్.**

# 'రెండురాష్ట్రాలయితే అభివృద్ధి దెబ్బతింటుంది'

హైదరాబాదు, అక్టోబరు 27: ఆరేళ్ళదాకా విశాలాంధ్ర విషయం తేల్చకుండా ఉంచవద్దు; రాజధాని హైకోర్టులను హైదరాబాదు కేంద్రంగా ఆంధ్ర తెలంగాణాలను ఏకం చేయాలి అని ఏకగ్రీవంగా భారత ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తూ హైదరాబాదు నగర కాంగ్రెసు కార్యవర్గం తీర్మానించారు

"ఆరేళ్ల దాకా, యీ సమస్యను అపరిష్కృతంగా ఉంచుతే ఆంధ్ర తెలంగాణా ప్రజలు అయోమయ స్థితిలో పడతారు ఉభయ రాష్ట్రాల ప్రభుత్వాలు గూడా స్తిమితం తప్పడానికి దోహద మిస్తుంది అని తీర్మానంలో హెచ్చరించారు

## విశాలాంధ్రకు అడ్డుపడరాదు

హైదరాబాదు నగర కాంగ్రెసు పూర్తిపాఠం: "భారత సమాఖ్యలో రాష్ట్రాల పునర్విభాగ ప్రశ్న తీరుతెన్నులను గురించి ఫజలాలీ సంఘం వెల్లడించిన అభిప్రాయాలతో ఈ సభవారు పూర్తిగా ఏకీభవిస్తున్నారు అయితే హైదరాబాదు సంస్థానం విచ్ఛిత్తి అనంతరం మూడు ద్విభాషా ప్రాంతాలను ముఖ్యంగా తెలంగాణాను పునర్నిర్మించే పద్ధతి గురించి ...

...మైన స్థితి ఏర్పడుతేగాక, ఉభయ ప్రభుత్వాలు గూడా స్థిమితం కోల్పోవడానికి గూడా దోహదకారి అవుతుందని ఈ కార్యవర్గంవారు అభిప్రాయ పడుతున్నారు

## హైదరాబాదుకు దెబ్బ

"ఇప్పటి సంస్థానంలో కన్నడ మరాఠీ ప్రాంతాలు విడిపోయిన తరువాత చిన్న తెలంగాణా రాష్ట్రానికి ముఖ్యపట్టణంగా ఉంటే, హైదరాబాదునగరం ప్రతిపత్తి ప్రాముఖ్యం తగ్గడం మాత్రమేగాక, పౌరుల ఆర్థికజీవితం గూడా బాగా దెబ్బతింటుంది"

"కాబట్టి, విశాలాంధ్రసమస్యను, ఆరేళ్ళవరకూ తేల్చకుండా ఉంచక హైదరాబాదు నగరాన్ని రాజధానికీ, హైకోర్టుకు కేంద్రంగా ఆంధ్ర, తెలంగాణా ప్రాంతాలను యిప్పుడే ఏకం చేయడానికి నిర్ణయించాలని యీ


ఆంధ్ర పత్రిక 29–10–1955

## 4 (అ) పండిట్ నెహ్రూజీ కూడా విశాలాంధ్ర ఏర్పాటును స్వాగతించారు. జాతీయ కాంగ్రెస్ కూడా విలీనం చేయాలన్నది.

## విశాలాంధ్ర ఏర్పడితే చాలా సంతోషిస్తాను : పండిట్ నెహ్రూ (11.12.1955)

భారత ప్రధాని పండిట్ జవహర్లాల్ నెహ్రూ నాగార్జునసాగర్ ప్రాజెక్ట్ శంకుస్థాపనకు డిసెంబర్ 11న గుంటూరు రావడం జరిగింది. ఆ సందర్భంలోనే ఆంధ్ర రాజకీయ మహాసభలో ఆయన ప్రసంగించారు. కాంగ్రెస్ కార్యవర్గం విశాలాంధ్ర ఏర్పడాలని చెప్పిందని, దానిపై ఇరు ప్రాంతాల నాయకులు కలిసి నిర్ణయం తీసుకోవాలని అన్నారు. విశాలాంధ్ర ఏర్పడితే తాను మిక్కిలి సంతోషిస్తానని, త్వరలోనే రాష్ట్రాల పునర్వ్యవస్థీకరణ సంఘు నివేదికపై కేంద్ర ప్రభుత్వం నిర్ణయాలు తీసుకోనందని, ఆ నిర్ణయాలు పార్లమెంట్ పరిశీలనకు వస్తాయని చెప్పారు.

ఆ తర్వాత పండిట్ నెహ్రూ నిజామాబాద్ నందు మార్చి 5, 1956 తేదీన విశాలాంధ్ర ఏర్పాటును ప్రకటించిన విషయం తెలిసినదే.



ఆంధ్రపత్రిక

THE ANDHRA PATRIKA- MADRAS. సంపుటం 42. సంచిక 250 FOUNDER DESODHARAKA K. NAGESWARA RAO సోమవారం 12-12-1955 Reg. No. M. 1118 6 పేజీలు 1 అణా

# కాంగ్రెస్ కార్యవర్గం విశాలాంధ్ర ఏర్పడాలని చెప్పింది

## రెండు ప్రాంతాల నాయకులు కలిసి నిర్ణయించుకోవాలని నెహ్రూ హితవు

### ఇక్కడ కట్టే పట్టణం పేరు 'విజయపురి'

లేమిపై సాధిస్తున్న విజయానికి చిహ్నమవునని నెహ్రూ ఆకాంక్ష

నందికొండవద్ద స్తూపస్తంభ స్థాపన

[illegible]

కొండమీద నాగార్జున చిహ్నం

### 'విశాలాంధ్ర ఏర్పడితే చాలా సంతోషిస్తాను'

ఆంధ్ర రాజకీయ మహాసభలో ప్రధాన మంత్రి ప్రకటన

[illegible]

ఆంధ్ర పత్రిక 12–12–1955

# 'విశాలాంధ్ర ఏర్పడితే చాలా సంతోషిస్తాను'

## ఆంధ్ర రాజకీయ మహాసభలో ప్రధాన మంత్రి ప్రకటన

గుంటూరు, డిసెంబరు 10 "మీలో చాలామంది విశాలాంధ్ర కోరుతున్నారని నాకు తెలుసు నా మటుకు నాకు మీరావిధంగా కోరటానికి ఏమీ అభ్యంతరం లేదు కాంగ్రెసు కార్యవర్గం కూడా తెలంగాణా ఆంధ్రలో కలిసిపోవటమే వాంఛనీయమని అభిప్రాయపడి, అందుకు సిఫార్సు చేసింది. అయితే ఏ వర్గాన్నీ బలవంతంచేసి అందుకు ఒప్పించాలని మాకు లేదు మీరు ఉభయులూ కలిసి అందుకు నిర్ణయించుకొంటే నిజంగా మాకు అంతకన్నా కావలసిందేమీలేదు" అని ప్రధానమంత్రి శ్రీ జవహర్లాల్ నెహ్రూ అన్నారు

"విశాలాంధ్ర ఏర్పడితే నేను చాలా సంతోషిస్తాను రాష్ట్రాల పునర్వ్యవస్థీకరణ సంఘం నివేదికపై కొద్దివారాల్లో కేంద్రప్రభుత్వ నిర్ణయాలు సిద్ధమౌతవి ఆ నిర్ణయాలు పార్లమెంటులో పరిశీలనకు వస్తవి. అన్ని విషయాలనూ విచారించిన మీదట జరిగిన నిర్ణయాలను ఆమోదించక పోవటం ప్రజాస్వామిక సూత్రాలకు విరుద్ధం." అని శ్రీ నెహ్రూ ఉద్ఘాటించారు.


ఆంధ్ర పత్రిక 12-12-1955

**(5) నాటి హైద్రాబాద్ రాష్ట్ర శాసన సభలో విలీనానికనుకూలంగా జరిగిన చర్చ - నిర్ణయాల వివరాలు.**

## విశాలాంధ్ర ఏర్పాటుకే మొగ్గు చూపిన హైదరాబాద్ స్టేట్ అసెంబ్లీ (డిసెంబర్, 1955)

1955 నవంబర్ మాసాంతంలో శాసనసభలో హైదరాబాద్ రాష్ట్ర భవిష్యత్తుపై చర్చను ప్రారంభిస్తూ ముఖ్యమంత్రి బూర్గుల రామకృష్ణారావు అధికార తీర్మానాన్ని ప్రవేశపెట్టారు.

ఎనిమిది రోజుల పాటు బూర్గుల గారు ప్రతిపాదించిన తీర్మానాన్ని హైదరాబాద్ రాష్ట్ర శాసనసభ చర్చించింది. సభలో మెజారిటీ సభ్యులు తక్షణ విశాలాంధ్ర ఏర్పాటునే సమర్థించారు. చర్చలో మొత్తం 147 సభ్యులు పాల్గొనగా వారిలో 103 మంది వెంటనే విశాలాంధ్రను ఏర్పాటు చేయడానికే అనుకూలంగా మాట్లాడారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కావాలని కేవలం 29 మంది వాదించారు. 15 మంది ఎటూ చెప్పలేదు. కాబట్టి విలీన నిర్ణయం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పరంగా మాత్రమే జరగలేదు. నాటి హైద్రాబాద్ రాష్ట్ర శాసన సభలో కూడా 3/4 మెజార్టీకన్నా అధికంగా విలీనానికనుకూలంగా తీర్మానం చేయబడిందని తెలుస్తోంది కదా.



103 మంది సభ్యులు విశాలాంధ్ర అనుకూలురు

శాసనసభలో 29 మందే రెండు రాష్ట్రాల వాదులు

హైద్రాబాద్, డిసెంబరు 3: రాష్ట్రాల పునర్వ్యవస్థీకరణ సంఘం నివేదికపై ముఖ్యమంత్రి రామకృష్ణరావుగారు ప్రతిపాదించిన తీర్మానంపై చర్చలో వెంటనే విశాలాంధ్రను నిర్మించడానికి అనుకూలంగా 103 గురు సభ్యులు మాట్లాడారు. ప్రత్యేక తెలంగాణా రాష్ట్రం కావాలని 29 మంది సభ్యులు వాదించారు 15 గురు ఎటూ చెప్పలేదు అంటే మొత్తం 175 మంది సభ్యులలో 103 గురు సత్వర విశాలాంధ్ర నిర్మాణానికి అనుకూలురన్న మాట.

ముఖ్యమంత్రి ప్రతిపాదించిన తీర్మానంపై 8 రోజులుగా జరిగిన చర్చలో 147 మంది సభ్యులు పాల్గొన్నారు.

ఇక ఈ చర్చ ఇంతటితో అది వచ్చే శాసనసభా సమావేశం మొదటి రోజున తిరిగి కొనసాగించాలి. పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి శ్రీ గోపాలరావు ఎక్బోటే ఈ వేళ ప్రతిపాదించిన తీర్మానాన్ని సభ ఆమోదించాడు అంతటితో ఈవిషయమై తుది నిర్ణయం జరగకుండానే శాసనసభా సమావేశం వాయిదా పడ్డది.

వర్ణద్వేషాన్ని

ఆఫ్రికాను

బ్రిటిష్ మతగు

జోహాన్సుబర్గ్, డిసెంబరు 4: "ఎవరయితే వర్ణవిద్వేషం అనే ఉన్మాదం నుంచి బయటపడతారో వారే చివరకు

ఆంధ్ర పత్రిక 5-12-1955

**(6) నాటి నిజాం తెలంగాణాలోని ఉద్యోగ వర్గాలు కూడా విలీనానికి అనుకూలం – ఏ ఒక్క ఉద్యోగ సంఘం కూడా ప్రతికూలంగా తీర్మానించ లేదు.**

తెలుగు వారందరికీ ఏక రాష్ట్రం కావాలని తెలంగాణ గ్రామోద్యోగుల సంఘం పిలుపునిచ్చింది. అదే విధంగా ఎన్నో ఉద్యోగ సంఘాలు తక్షణ విలీనం కోసం తీర్మానించాయి.

## కేంద్ర ప్రభుత్వానికి తెలంగాణా గ్రామోద్యోగుల సంఘం విజ్ఞప్తి

## తెలుగు ప్రజల అభ్యున్నతికి కలయిక అవసరమని సలహా

ఖమ్మంమెట్టు, డిసెంబరు 6: "హైద్రాబాద్ రాష్ట్రంలో నిర్వివాద తెలుగు ప్రాంతాలైన రాయచూరు, గుల్బర్గా, బీదరు మొదలైన ప్రాంతాలతో సహా తెలంగాణా జిల్లాలను వెంటనే ఆంధ్రప్రాంతంలో కలిపి హైద్రాబాద్ నగరం రాజధానిగా సమగ్రమైన ఒకేఒక తెలుగురాష్ట్రాన్ని ఏర్పాటుచేసి ఆ రాష్ట్రానికి "హైద్రాబాద్ రాష్ట్రం" అని పేరు పెట్టవలసిందిగా" భారత ప్రభుత్వానికి, అఖిలభారత కాంగ్రెస్ అధిష్టానవర్గానికి విజ్ఞప్తిచేస్తూ తెలంగాణా గ్రామాధికారులసంఘ కార్యవర్గ సమావేశంలో తీర్మానించారు.

ఆంధ్ర పత్రిక 8–12–1955

**(7) తెలంగాణ ప్రాంత ప్రజలు విలీనాన్ని గాఢంగా కాంక్షించారు. దాదాపు అన్ని గ్రామ సభలు విలీనం కావాలని తీర్మానించాయి.**

## తెలంగాణ ఊరువాడా 'విశాలాంధ్ర' అని నినదించిన వేళ

నైజాం ప్రాంతంలో తెలుగు భాషా పరిరక్షణకు, తెలుగు వారి ఆత్మా గౌరవాన్ని కాపాడుకోవడానికి ప్రారంభమైన 'ఆంధ్రోద్యమం' నిజాంపాలన నుండి విముక్తి లభించడంతోనే ఆగలేదు. 'విశాలాంధ్రలో ప్రజారాజ్యం' అనే నినాదం తెలంగాణ సాయుధ పోరాటం నాడే వినవచ్చింది. 1950 లోనే 'విశాలాంధ్రమహాసభ' వరంగల్‌లో స్థాయిసంఘ సమావేశాన్ని నిర్వహించి అన్ని ప్రాంతాల ప్రముఖులను ఒక వేదికపై తెచ్చి 'విశాలాంధ్ర' ఏర్పడాలని తీర్మానాలు చేసింది.

హైదరాబాద్ రాష్ట్ర ముఖ్యమంత్రి విశాలాంధ్ర వెంటనే ఏర్పడాలని అభిలషించినా, శాసనసభలో మెజారిటీ సభ్యులు ఆ మేరకు తీర్మానాన్ని సమర్థించినా, వారు తమ వ్యక్తిగత అభిప్రాయములను ఇతరులపై రుద్దలేదు. రాష్ట్రాల పునర్వ్యవస్థీకరణ పై దేశమంతటా చర్చ జరుగుతున్న సమయంలో తెలుగువారందరూ ఒకే గొడుగు కిందకు రావాలని, విశాలాంధ్ర ఏర్పడాలని, తెలంగాణ ఊరువాడా ఎన్నో తీర్మానాలు వెలువడ్డాయి. ఈనాడు తమ ప్రాంత చరిత్రే తెలియని అజ్ఞానులు, స్వార్థపరులు 'విలీనంకాదు విద్రోహం' అంటూ వితండ వాదనలు లేవదీస్తున్నారు, అమాయకులను తప్పదారి పట్టిస్తున్నారు, విడిపోతే ఈ ప్రాంతప్రజల కష్టాలన్నీ తొలగింపబడతాయి అని మాయమాటలు చెబుతున్నారు. తరతరాలుగా ఇక్కడి ప్రజల్ని అణిచివేసిన భూస్వాముల వర్గాలవారే ఈ ప్రాంతపు వెనుకబాటుతనానికి ఇతర ప్రాంతాల వారు కారణం అన్న అసత్యాన్ని పదే పదే ప్రచారం చేస్తున్నారు. తమ స్వార్థంకోసం తెలుగు ప్రజలని చీల్చాలని ప్రయత్నిస్తున్నారు. వేర్పాటు వాదులు ఎన్ని దుష్ప్రచారాలు చేసినా నిజాలను దాచడం అంత సులువు కాదు.

నాటి తెలంగాణ విలీనానికి ఎంతగా తాపత్రయపడిందో, గ్రామ సభలు తక్షణ విలీనం కోసం ఎలా తీర్మానించాయో, నాటి ప్రముఖ తెలంగాణ నాయకులు ఏమన్నారో తెలుసుకోవడానికి మచ్చుతునకలుగా కొన్ని నాటి దినపత్రికలలోని వార్తలను తరువాతి పుటలలో చూడగలరు.

7 (అ)

# విశాలాంధ్ర కోసం గోరంట్ల కాంగ్రెసు తీర్మానం

సూర్యాపేట, నవంబరు 30 గోరంట్ల గ్రామ కాంగ్రెసు సంఘం అధ్యక్షుడైన శ్రీరాం విశాలాంధ్ర మహాసభ (సభ్యులు) శ్రీ గట్టం చంద్రశేఖరరెడ్డి అధ్యక్షతన నవంబరు 28 నాడు జరిగింది. హైదరాబాదు రాజధానిగా సత్వర విశాలాంధ్ర స్థాపనలోనే తెలుగువారికి ఉజ్వల భవిష్యత్తు ఉన్నదని నిర్ణయించగా తీర్మానం చేశారు. తీర్మాన ప్రతులు హైదరాబాదు ప్రదేశ్ కాంగ్రెసు, అఖిల భారత కాంగ్రెసు, భారత ప్రభుత్వములకు పంపినారు.

ఆంధ్ర పత్రిక 3-12-1955

7 (ఆ)

# ముల్కనూరు పంచాయతీ విజ్ఞప్తి

హైదరాబాదు, డిసెంబరు 4: ఈ శాలియా శాలో ముల్కనూరు గ్రామ పంచాయతీ సభ్యులు, ఎటా నెల వెంటటి తేదీన సమావేశమై తెలంగాణను ఆంధ్రతో చేర్చి, యిప్పుడే విశాలాంధ్ర ఏర్పాటు చేయాలని కోరుతూ తీర్మానించారు. తెలంగాణా సర్వతోభివృద్ధి విశాలాంధ్రలోనే ఎక్కువ అవకాశముంటుంది గనుక విశాలాంధ్ర వద్దనిగాని, ఐదేళ్లవరకూ వాయిదా వేయాలనిగాని అవసరం సముచితంగాదని తీర్మానంలో పేర్కొన్నారు.

ఆంధ్ర పత్రిక 5–12–1955

విక్రమవిజయతే

**7 (ఇ)**

ఆంధ్రపత్రిక • మంగళవారం డిసెంబరు 27, 1955

# విశాలాంధ్రను వ్యతిరేకించడం అభివృద్ధి అవకాశాలను కాలదన్నడమే

## సంకుచితదృష్టి కూడదని సికింద్రాబాద్ సదస్సులో శ్రీ నారాయణరావు విజ్ఞప్తి

సికింద్రాబాదు, డిసెంబరు 21 "విశాలాంధ్రను వ్యతిరేకిస్తూ, ప్రత్యేక తెలంగాణా రాష్ట్రమే కావాలనడం, తెలంగాణా ప్రాంతం అభివృద్ధికి ఉన్న అవకాశాలన్నీ చేజేతులా జారవిడుచుకొనడమే ప్రత్యేక తెలంగాణా వాదానికి, వ్యక్తిగత ప్రతిష్ఠకై ప్రాకులాటతప్ప మరేమి కారణం కన్పించదు. ఎన్ని విధాల, యీ సమస్యను పరిశీలించిచూచినా, విశాలాంధ్రమే వాంఛనీయంగా కన్పిస్తున్నది ఆంధ్ర తెలంగాణాలు రెండూ ఏకమై, అన్యోన్య సహకారంతో అభ్యుదయపథంలో ముందడుగు వేయుడం సహజ ధర్మం" అని హైద్రాబాదు ప్రముఖ నాయకుడు శ్రీ కోదాటి నారాయణరావుగారు 22 వ తేదీన యిక్కడ జరిగిన విశాలాంధ్ర సదస్సులో అధ్యక్షోపన్యాసంచేస్తూ, తెలంగాణా నాయకులకు విజ్ఞప్తి చేశారు

రెండు రాష్ట్రాల సరిహద్దు అందుకని రెండు రాష్ట్రాలలో ఏర్పడే మన చిక్కులు ఇతరులదృష్ట్యా చూచి నవ్వాను ఎక్కువగా చెప్పుకోదగినవి కావు. మధ్యభారత్ ఏర్పడ్డప్పుడు అనేక సంస్థానాలు అందులో సంలీనమైనవి. సౌరాష్ట్రంలో అనేక సంస్థానాలు కలిసినవి. రాజస్థాన్‌లో అనేక పరిపాలనలు సమ్మేళనం చెందినవి. ఇంత వివిధాల అనుభవం పొందిన మనకు ఈ రెండు ప్రాంతాల పరిపాల అనుభవం పొందిన మనకు ఈ రెండు ప్రాంతాల పరిపాలనా విధానాలు ఒక త్రాటిపై తీసుకొని రావటం కష్టమైన పనేమీ కాదు, పైగా ఒకే సముచ్చయంలో పోల్చిచూస్తే ఈ చిక్కులు స్వల్ప సమస్యలు

ఆంధ్ర పత్రిక 27-12-1955

**7 (ఈ)**

## ప్రత్యేక తెలంగాణా కొందరు పెద్దల లాభానికేగాని ప్రజా శ్రేయస్సుకు కాదు

నిరుద్యోగ ప్రసక్తి కేవలం దుష్ప్రచారమే నని మధిర సభలో హెచ్చరిక

# విశాలాంధ్ర ఏర్పడాలని బొమ్మకంటి సత్యనారాయణ ప్రభృతుల ప్రసంగం

మధిర, నవంబరు 30 : "విశాలాంధ్ర వస్తే తెలంగాణ ప్రాంతీయులకు ఉద్యోగాలు దొరకవని విద్యార్థులలోను, ఉద్యోగస్థులలోను, ప్రత్యేక తెలంగాణా వాదులు కొందరు తప్పుడు ప్రచారం చేస్తున్నారు. కాని దేశంలోనే నిరుద్యోగం వున్నది. పైగా యీ రంగారెడ్డిగారు నిర్వహించిన కస్టమ్స్ శాఖలో 2 వేల మంది, చెన్నారెడ్డిగారు నిర్వహిస్తున్న సప్లయి శాఖలో 5 వేల మంది నిరుద్యోగులైనారా లేదా ? వీరు ఏ శాఖలు నిర్వహించినా, అంతంత మాత్రమే. తెలంగాణ వాదన పెద్దవారి లాభానికేగాని, ప్రజాశ్రేయస్సుకుగాదు. ఈ ఉద్యోగాల బాధ మంత్రులకు, రెవిన్యూ బోర్డు సభ్యులకు మాత్రమే," అని శ్రీ బొమ్మకంటి సత్యనారాయణ విశ్వ యువజన కాంగ్రెసు అధ్వర్యాన జరిగిన విశాలాంధ్ర మహాసభలో చెప్పారు.

ఆంధ్ర పత్రిక 5-12-1955

7 (ఉ)

## ఇల్లెందుపురపాలకసంఘ తీర్మానం

కొత్తగూడెం, డిసెంబరు 4. వెంటనే విశాలాంధ్రను ఏర్పాటు చేయవలసిందిగా భారత ప్రభుత్వాన్ని అర్థిస్తూ ఇల్లెందు పురపాలక సంఘం తీర్మానించింది. సమావేశానికి కస్తూరి లక్ష్మీనరసింహా గారు అధ్యక్షత వహించారు. రాజప్రముఖ్ పదవిని రద్దు చేయవలసిందిగా ఫజులాలీ చేసిన సిఫార్సును ప్రశంసించారు.

సత్వర విశాలాంధ్ర నిర్మాణం అవసరాన్ని ప్రజలకు నచ్చచెప్పేందుకు కొత్తగూడెంలో 15 మంది సభ్యులతో ఒక సంఘాన్ని ఏర్పాటుచేశారు. ఆ సంఘం పలుచోట్ల సమావేశాలు జరిపి విశాలాంధ్ర నిర్మాణం సత్వరం జరగవలసిన అవసరాన్ని ప్రజలకు వివరిస్తున్నారు.

శ్రీయుతులు ఎ లక్ష్మీనారాయణ, వి నారాయణరాజు, సి సత్యనారాయణ, బాపయ్య సి హెచ్ సుబ్బారావు, బి. వెంకటరత్నంగారలు ఈ సంఘం కార్య కలాపాలలో శ్రద్ధగా పాల్గొని జరిపిస్తున్నారు.

## హుదనగరం సభ విజ్ఞప్తి

హుదనగరం, డిసెంబరు 2 వీలైనంత త్వరగా ఆంధ్ర తెలంగాణా ప్రాంతాలను కలిపి 'సమాంధ్ర' రాష్ట్రం ఏర్పాటు చేయవలసిందిగా భారత ప్రభుత్వాన్ని కోరుతూ ఇటీవల అక్కడ జరిగిన తెలంగాణా ఆంధ్ర ఏకీకరణ సభల్లో తీర్మానించారు. పట్టాకొం గ్రామ అధ్యక్షుడు శ్రీ నరసింహారావు గారు అధ్యక్షత వహించారు.

వివిధ గ్రామాలనుంచి సుమారు 800 మంది సభకు వచ్చారు. శ్రీయుతులు ఏగూరి చిన్నప్ప, బి. వి. సుబ్రహ్మణ్యశాస్త్రి, బొమ్మకంటి సత్యనారాయణ, కొత్తూరి సీతయ్యగుప్త, శ్రీహరిగారలు మాట్లాడారు.

తెలంగాణా ఆంధ్ర ప్రాంతాలను వెంటనే కలిపివేయవలసిన అవసరం వివరిస్తూ తాలూకాలోని వివిధ గ్రామాలనుంచి వెయ్యిమందికి పైగా సంతకాలు చేసిన విజ్ఞప్తిని శ్రీ నెహ్రూగారికి ప్రత్యేకంగా పంపించారు.

ఆంధ్ర పత్రిక 5-12-1955

**7 (ఊ)**

# అధిష్ఠానవర్గానికి వరంగల్లు కృతజ్ఞత

## విశాలాంధ్ర ఏర్పడాలని సలహా

వరంగల్లు, డిసెంబరు ౪: సత్వర విశాలాంధ్ర నిర్మాణానికి అనుగుణంగా సలహా చెప్పినందుకు కాంగ్రెసు అధిష్ఠానవర్గానికి కృతజ్ఞత ప్రకటిస్తూ ముక్కోటి ఆంధ్రుల చిరకాల వాంఛితమైన విశాలాంధ్రలోనే తెలంగాణా ప్రజలు సర్వతోముఖాభ్యున్నతిని సాధించగలరని వివరిస్తూ వరంగల్లు పట్టణ విశాలాంధ్ర సదస్సులో తీర్మానించారు. పురపాలక సంఘం అధ్యక్షుడు శ్రీ టి. హయగ్రీవాచారి సభకు అధ్యక్షత వహించారు

ప్రత్యేక తెలంగాణా రాష్ట్రం ఆర్థికంగా స్వయంపోషకం కాజాలదని తీర్మానంలో వివరించారు.

కాకతీయ పత్రిక సంపాదకుడు శ్రీ పి. సదాశివరావు, పట్టణ కాంగ్రెసు నాయకుడు శ్రీ భండారు చంద్రమౌళీశ్వరరావు, శ్రీ ఆరెళ్ళ బుచ్చయ్య, శ్రీ టీ. ఎస్. నరసింహారావు మాట్లాడారు. విశాలాంధ్ర ఏర్పడితే తెలంగాణా జిల్లాల ప్రజలకు వాణిజ్య ఉద్యోగ అవకాశాలు ఎక్కువవుతవి. మరి ప్రాంతము అభివృద్ధి చెందుతవి. గోదావరి ప్రాజెక్టువంటి దాని నిర్మాణం సులభం కాగలదని శ్రీ సదాశివరావుగారు వివరించారు.

ఆంధ్ర పత్రిక 5-12-1955

7 (బి)

# ఖమ్మంమెట్టు సభ విజ్ఞప్తి

ఖమ్మంమెట్టు, డిసెంబరు 6: "విశాలాంధ్ర నిర్మాణం తక్షణం జరగాలి" "మునిసిపాలిటీ తెలుగు ప్రజలు ఏకం కావాలి" అనే నినాదాలతో నిన్న సాయంకాలం ఈ పట్టణంలో పెద్ద ఊరేగింపు జరిగింది. గాంధీ చౌక్ నుంచి ఈ ఊరేగింపు బయలుదేరింది. ప్రధాన వీధులలో చెరకాల మారుమూలల వీధుల లోని నిరాడంబరంగా విశాలాంధ్ర నిర్మాణానికి అనుకూల నినాదాలు ప్రాణాలు ఊరేగింపు ప్రశాంతంగా జరిగింది. రాత్రి ఏడు గంటల ప్రాంతంలో గాంధీచౌక్ సమీపంలో పురపాలక సంఘం అధ్యక్షులు శ్రీ రావూరి లక్ష్మీనరసయ్యగారి అధ్యక్షతన జరిగిన సభకు సుమారు 2 వేల మంది వచ్చారు.

శ్రీయుతులు కొమరగిరి నారాయణరావు, రావిళ్ళ కిషన్ రావు, కర్నాటి కృష్ణయ్య, రావిళ్ల నారాయణయ్య వెంకటేశ్వరరావు తదితరులు విశాలాంధ్ర నిర్మాణం ఆవశ్యకతను వివరిస్తూ ప్రసంగించారు. విశాలాంధ్ర నిర్మాణానికి ప్రజాభిప్రాయం ఎక్కువ ఉందని, విశాలాంధ్రలోనే రైతులు, కార్మికుల స్థితిగతులు బాగుపడగలవని ప్రజలకు తెలుసునని వక్తలు వివరించారు. ప్రత్యేక తెలంగాణా వాదుల వైఖరిని తీవ్రంగా విమర్శించారు.

ఆంధ్ర పత్రిక 7-12-1955

## (8) దేశశ్రేయస్సు దృష్ట్యా విశాలాంధ్ర ఏర్పాటుకి కేంద్రప్రభుత్వ నిర్ణయం, నిజామాబాద్ బహిరంగ సభలో పండిట్ నెహ్రూ ప్రకటన.

**(05-03-1956)**

ఆంధ్రపత్రిక, 7-3-1956 సంచిక : "విస్తృతావసరాల దృష్ట్యా దేశ శ్రేయస్సు కోసం వెంటనే తెలంగాణా, ఆంధ్ర ప్రాంతాలను ఏకం చేయాలని మేము నిర్ణయించాము" అని ప్రధాని శ్రీజవహర్లాల్ నెహ్రూ నిజామాబాద్‌లో జరిగిన బహిరంగ సభలో ప్రకటించారు.

బొంబాయి, ఒరిస్సా దుస్సంఘటనల ఫలితంగా దేశంలో పెద్ద రాష్ట్రాలే మేలు అని వ్యాపిస్తున్న భావానికి ఈ నిర్ణయం సుముఖంగా ఉందని శ్రీ నెహ్రూ అన్నారు.

రాష్ట్ర పునర్నిర్మాణ సంఘం చేసిన సూచనల్ని గురించి ప్రసంగిస్తూ, హైదరాబాదు విభజన మొదట తనకు వ్యక్తిగతంగా అంగీకారం కాలేదని చెప్పారు. ఎందువల్లనంటే అక్కడ వ్యవహారాలు సక్రమంగా సాగిపోతున్నాయి. "కాని హైదరాబాదును విభజించాలని రాష్ట్ర పునర్నిర్మాణ సంఘం సూచించిందని చూసినప్పుడు, అదే దేశానికంతకీ శ్రేయస్కరమైతే, నేనెందుకు విరోధించాలి అనుకున్నాను. దేశం శ్రేయస్సుకోసం, విస్తృతావసరాల దృష్ట్యా మనం మన వ్యక్తిగతాభిప్రాయాలను మరచిపోవాలి" అని శ్రీ నెహ్రూ అన్నారు.

**ఇక నుంచి తెలంగాణా, ఆంధ్ర ప్రాంతంతో చెయ్యీ చెయ్యీ కలిపి పురోగమించాలి అన్నారు శ్రీ నెహ్రూ. ఇంక ఆంధ్ర, తెలంగాణా అనే వాగ్వివాదాలను వెంటనే అందరూ మరిచిపోవాలి. సహర్షంగా, సహృదయంతో ప్రజలీ నిర్ణయాన్ని స్వీకరించాలని శ్రీ నెహ్రూ విజ్ఞప్తి చేశారు.**

# ఆంధ్రపత్రిక

THE ANDHRA PATRIKA, MADRAS. సంపుటం 42. సంచిక 333 FOUNDER DESODHARAKA K NAGESWARA RAO బుధవారం 7-3-1956 Reg. No. M. 1118 8 పేజీలు 1 అణా

## దేశ శ్రేయస్సుదృష్ట్యా విశాలాంధ్ర ఏర్పాటు నిర్ణయించాము

### రెండు ప్రాంతాల అభివృద్ధికీ సలహాసంఘాలు ఉంటాయని శ్రీ నెహ్రూ ప్రకటన




### సరిగా అమలుచేస్తామని ఇరుపక్షాలనుంచీ హామీ

### తగాదాలు కూడవని నిజాంబాదు బహిరంగసభలో ప్రధాని హితవు

[ఆంధ్రపత్రిక ప్రతినిధి]

సుభాష్‌నగర్ (నిజామాబాద్), మార్చి 6 : "విస్తృత జాతీయ లాభాల దృష్ట్యా దేశం శ్రేయస్సుకోసం వెంటనే తెలంగాణా ఆంధ్ర ప్రాంతాలను ఏకంచేయాలని మేము నిర్ణయించాము" అని ప్రధాని శ్రీ జవహర్లాల్ నెహ్రూ ఇవాళ సాయంకాలం ఇక్కడ జరిగిన బ్రహ్మాండమైన బహిరంగ సభలో ప్రకటించారు.

తెలంగాణా, ఆంధ్ర ప్రాంతాల విద్యా, ఆర్థికాభివృద్ధి వ్యవహారాల సంరక్షణకోసం రెండు ప్రాంతీయ సలహా సంఘాల ఏర్పాటు చెయ్యడానికికూడా నిశ్చయించినట్లు శ్రీ



VISALAANDHRA VIJAYAWADA Phone No. 376

4 పేజీలు ఒక అణా రిజిష్టర్డు నెం. A 193

**తేయాకు పరిశ్రమ జాతీయం చేయుటకై ప్రభుత్వాలోచన**

**తెనాలి-గూడూరుల మధ్య రైలుమార్గం**

# విశాలాంధ్ర

సంపుటి 4 ★ విజయవాడ: బుధవారం మార్చి 7; 1956 ★ సంచిక 347

## విశాలాంధ్ర నిర్మాణానికి ప్రభుత్వ నిర్ణయం

### నిజామాబాద్ సభలో ప్రసంగిస్తూ ప్రధాని నెహ్రూ ప్రకటన

### ఉభయ ప్రాంతాల ప్రజల ప్రయోజనాల రక్షణకు రెండు ప్రాంతీయ కౌన్సిళ్లు ఏర్పడతాయని వెల్లడి

#### నిర్ణయాన్ని విశాలాంధ్రవాదులు, తెలంగాణా వాదులు ఆమోదించారని కూడా స్పష్టీకరణ

సుభాష్‌నగర్ (నిజామాబాద్) మార్చి 5

తెలంగాణా, ఆంధ్రప్రాంతాలను కలిపి ఒకే రాష్ట్రంగా చేయాలని సూత్రప్రాయంగా కేంద్రప్రభుత్వం నిర్ణయించిందని యీవేళ సాయంత్రం ఇక్కడ జరిగిన బ్రహ్మాండమైన బహిరంగసభలో ప్రధాని నెహ్రూ ప్రకటించారు. ఈ సమస్యనంతటినీ చాలసార్లు, చాల జాగ్రత్తగా ఆలోచించిన మీదట ఆంధ్ర, తెలంగాణాలను వేరు వేరు రాష్ట్రాలుగా ఏర్పర్చడం మంచిది కాదన్న నిర్ణయానికి ప్రభుత్వం వచ్చిందని తెలిపారు.

**కేరళ మునిసిపల్ ఎన్నికలు**

**ఒక్కో బడ్జెట్ కాపీ వేయి రూపాయలకు అమ్మకం**

**బొంబాయిలో జరిగినట్లు రాజ్యసభలో శ్రీ దేశముఖ్ అంగీకారం**

**కరాచీలో ఆగ్నేయ ఆసియా కూటమి సమావేశప్రారంభం**

# ద్వితీయ భాగం

# 1969 – 72లలో వచ్చిన విభజన ఉద్యమాలను వ్యతిరేకించిన నేతల వాక్కులు

**1 (అ) 1969లో వచ్చిన విభజనోద్యమాన్ని పలువురు తెలంగాణ నాయకులే తీవ్రంగా వ్యతిరేకించారు. నాటి నేతల ఉద్బోధలను, నాటి ఆందోళన ఎందుకు వైఫల్యం చెందిందో పరిశీలిద్దాం.**

**'ఆంధ్రపితామహ' మాడపాటి నాటి విభజన ఉద్యమాన్ని తీవ్రంగా నిరసించారు. ఆయన 'ప్రత్యేక రాష్ట్ర నివాదం తెలంగాణా ప్రయోజనాలకు మంచిది కాదు' అని అన్నారు.**

ఆంధ్రజనత దినపత్రిక, మార్చి 22,1969: వేర్పాటు ఆలోచనలకు స్వస్తి చెప్పి తెలంగాణ ప్రగతికై ఆంధ్రప్రాంత సోదరులతో కలిసి మెలిసి కృషిచేయవలసిందని తెలంగాణా ప్రజలకు తెలంగాణాలో విద్యాభివృద్ధికి, తెలుగు భాష, సంస్కృతిల పునర్జీవనానికి, మహిళల ప్రగతికి నిర్విరామంగా కృషి చేసిన తెలుగు పెద్ద ఆంధ్ర పితామహ **శ్రీ మాడపాటి హనుమంతరావు** పత్రికా ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

"తెలంగాణాలో ఇటీవల కొన్నాళ్లుగా జరుగుతున్న సంఘటనలు నాకు చాలా బాధను, ఆందోళనను కలిగిస్తున్నవి. ప్రత్యేక తెలంగాణ నినాదం తెలంగాణ ప్రజలకు ఎంతమాత్రం శ్రేయస్కరం కాదని నేను త్రికరణశుద్ధిగా విశ్వసిస్తున్నాను. తెలంగాణను విశాలాంధ్రలోని అంతర్భాగంగా భావించుకొని, చిరకాలంగా మనం మురిసిపోతూ వచ్చాము. మనం నిజాం పరిపాలనా కాలంలో కూడా సమస్త రాజకీయ, సాంఘిక విద్య మహోద్యమాలను 'ఆంధ్ర పతాక' క్రిందనే నడుపుకుంటూ వచ్చాము. మనకు ఆంధ్రమహాసభ ఉన్నది. మన విద్య, సంస్కృతి సంస్థలన్నీ ఆంధ్రనామ శబ్దాంకితములు. ఆంధ్రతో కలిసిమెలిసి చేదోడువాదోడుగా వ్యవహరించడంలోనే తెలంగాణ శ్రేయస్సు గర్భితమైన యున్నది. ఈ దశలో ప్రత్యేక తెలంగాణ ఏర్పాటు ప్రయోజనకరం కాదు. గిట్టుబాటు కాదు. రాజ్యాంగచట్టాన్ని సవరించకుండా 'ప్రత్యేక తెలంగాణాను' ఏర్పాటు చేయడం సైతం అసంభవమే. రాజ్యాంగ చట్టసవరణ అనేసరికి ఎన్నో క్రొత్త చిక్కులను ఎదుర్కోవలసి వస్తుంది. దీని ప్రభావం ఇతర ప్రాంతాలపై చాలా ఎక్కువగా ఉంటుంది. ప్రత్యేక తెలంగాణ వాదం జాతీయ సమైక్యత సాధనకు ఏ మాత్రం దోహదం చేయజాలదు".

ఆంధ్ర జనత 22-3-1969

## ప్రజలకు ఆంధ్ర పితామహుని విజ్ఞప్తి

# ప్రత్యేకరాష్ట్ర నినాదం తెలంగాణా ప్రయోజనాలకు మంచిది కాదు

### ఆంధ్ర ప్రాంత సోదరులతో కలిసి పని చేయడమే తెలంగాణాకు శ్రేయస్కరమని శ్రీ మాడపాటి హితవు


హైదరాబాద్, మార్చి 21: [illegible]



[illegible]

ఆంధ్ర జనత 22–3–1969

**1 (ఆ) 1969లో రాష్ట్రంలో విద్యామంత్రిగా ఉన్న, తర్వాతి కాలంలో ముఖ్యమంత్రి, కేంద్రమంత్రి దేశ ప్రధాని పదవులను చేపట్టిన శ్రీ పి.వి. నరసింహారావు విభజనోద్యమాన్ని తీవ్రంగా వ్యతిరేకించారు. నాటి ఉపముఖ్యమంత్రి తెలంగాణ నేత శ్రీ జె.వి. నరసింగరావు కూడా ప్రత్యేక తెలంగాణా నినాదం ఆత్మహత్యా సదృశమైనది అన్నారు.**




ఆంధ్ర పత్రిక 21-4-1969

**రాష్ట్ర విచ్ఛిత్తి మంచిది కాదు : పీ.వీ.నరసింహారావు (20.04.1969)**

ప్రత్యేక రాష్ట్రం కోసం ఉద్యమం జరుగుతున్న నేపథ్యంలో తెలంగాణ ప్రాంతీయ కాంగ్రెస్ సమావేశం హైదరాబాద్‌లోని గాంధీ భవన్‌లో ఏప్రిల్ 20,1969న జరిగింది. శ్రీ పీ.వీ. నరసింహారావు గారి ప్రసంగం ప్రారంభం కావడానికి ముందు కొంత మంది గందరగోళం సృష్టించతలపెట్టినా ఆయన తొణకక, బెణకక తన వాణిని వినిపించారు.




ఆంధ్ర జనత 15-8-1969

**1 (ఇ) నేటి వీర విభజన వాది కొండ లక్ష్మణ్ 1969లో ఏమన్నారో చూడండి.**

### శ్రీ కొండా లక్ష్మణ్

“మనిషి సంఘజీవి. తోటివారితో సంబంధాలు పెంపొందించుకొంటే సమాజం అభివృద్ధి చెందుతుంది. ఆంధ్రప్రదేశ్ సమగ్రాభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలి.”



తోటి ప్రజలతో సత్సంబంధాలు పెంపొందించుకుంటే ఆంధ్రప్రదేశ్ భారతదేశంలో అగ్రస్థానాన్ని చేరుకోగలదు. తెలుగు సంస్కృతి ప్రతిబింబంలో ఉన్నత స్థానంలో ఉన్నది.

ఆంధ్ర జనత 26-1-1969

## ప్రత్యేక రాష్ట్ర నినాదం అతి ప్రమాదకరం

ఆందోళన విరమించాలని శ్రీ వి. బి. రాజు, శ్రీ లక్ష్మణ్ బాపూజీ ప్రభృతుల విజ్ఞప్తి

### మంత్రి శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీ విజ్ఞప్తి

హైదరాబాద్, జనవరి 2[illegible]: [illegible] మంత్రి శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీ ఈ దిగువ విజ్ఞప్తి చేశారు:

ముఖ్యమంత్రి జనవరి 19న ఏర్పాటు చేసిన అఖిలపక్ష నాయకుల సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను ప్రభుత్వం అమలు పరచడానికి పూనుకోవడం అందరికీ సంతృప్తి కలిగించే విషయం. తమ తమ ప్రాంతాల ప్రయోజనం నిమిత్తం ఆందోళన జరుపుతున్నామంటున్న వ్యక్తులందరూ తమ తమ ఆందోళనను మానుకుని, ఈ నిర్ణయాలను అమలు పరచే విషయంలో పరోక్షంగా సహకరించవలసిన సమయమిది. ఈ నిర్ణయాలను అమలు పరచడానికి సంబంధించి ఏ విషయంలోనైనా ఏ వ్యక్తికైనా అసంతృప్తి చెందిన పక్షంలో ఆ వ్యక్తి ఆ విషయాన్ని నా దృష్టికి తీసుకురావచ్చు. ఈ విషయంలో న్యాయం చేకూరే వరకు దానిని నేను వదిలిపెట్టనని మీకు హామీ యిస్తున్నాను. ఇందుకుగాను నన్ను కలుసుకో దలచినవారికి అందుబాటులో ఉండేందుకై నేను ప్రస్తుతానికి నా కార్యక్రమాలన్నిటినీ రద్దు చేసుకుంటున్నాను

ఆంధ్ర జనత 23-1-1969

# నాటి ప్రధాని ఉక్కు మహిళ శ్రీమతి ఇందిరాగాంధి దృఢ సంకల్పం

## 1972 డిసెంబరు 21న ఇందిరాజీ పార్లమెంటులో చేసిన అధికారిక ప్రకటనలోని భాగాలు

**అ.** ....ఇలాంటి విషయాల్లో భావోద్వేగాల ఆధారంగా వెనక్కి తీసుకోలేని నిర్ణయాలు తీసుకోరాదు. నిదానంగా, సమష్టిగా విశాల దేశ ప్రయోజనాల కోణంలో ఆలోచించాలి. తగు పరిష్కారం కనుగొనాలి.......

**ఆ.** ....వెనుకబడిన ప్రాంతాలులేని రాష్ట్రం లేదు. కోస్తా, రాయలసీమల్లోకూడా తెలంగాణలోని కొన్ని ప్రాంతాలకన్నా ఎక్కువ వెనుకబడినవి ఉన్నాయి. వెనుకబాటుతనం కారణంగా తీవ్రమైన నిర్ణయాలు తీసుకోరాదు.......

**ఇ.** ....చిన్న రాష్ట్రాలు ఏర్పాటు చేస్తూపోతే అది ఎక్కడికి దారితీస్తుందో తెలుసా? గతంలో ఉన్న రాచరిక సంస్థానాలన్నింటినీ పునరుద్ధరించాలా?.......

**ఈ.** ....ఇప్పుడున్న ప్రతి రాష్ట్రానికి, అలానే ఆంధ్రప్రదేశ్‌కి కూడా ఒక ప్రత్యేక ప్రతిపత్తి, విశిష్ట సంస్కృతులు ఉన్నాయి. బౌద్ధయుగం నుండి కూడా తెలుగు ప్రజలకు ఒక విశిష్ట ఉమ్మడి సంస్కృతి ఉంటూ వచ్చింది.......

**ఉ.** ....నా స్వానుభవం ఒకటి చెప్పనా? మొదటి రాష్ట్ర పునర్విభజన సంఘం నివేదిక వచ్చినప్పుడు నేను దక్షిణ భారత పర్యటనలో ఉన్నాను. అప్పుడు అన్ని ప్రాంతాల తెలుగు ప్రజలు "విశాలాంధ్ర" కావాలని దిగ్గులు పిక్కటిల్లేలా చేసిన నినాదాలు నా చెవుల్లో ఇంకా మారుమ్రోగుతున్నాయి.......

**ఊ.** ....భాషా ప్రయుక్త రాష్ట్రాల విధానం శాస్త్రీయమైనది. తార్కికమైనది. తాత్కాలిక ఉద్రేకాలతో దీనితో ఆడుకోరాదు.......

## తృతీయ భాగం

# నేటి విభజనవాదుల సమైక్యవాక్కులు

**(1) కే.సీ.ఆర్‌తో సహా నేడు విభజనవాదం తలకెత్తుకున్న మహానేతలు సమీప గతంలోనే శాసన సభలో ఏమన్నారో గమనించండి.**

**(అ) జై తెలంగాణా నినాదాలు పెరగకుండా ముఖ్యమంత్రి గారు తక్షణ చర్యలు చేపట్టాలి:ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనసభలో కే.సీ.ఆర్ (26.02.1997)**

"ఎవరి ప్రభుత్వం ఉన్నా తెలంగాణలో, రాయలసీమలో ఉద్యమాల కోసం ఏదో సమితి అనేది పెడుతున్నారు. రాయలసీమలో రాయలసీమ విమోచన సమితి, రాయలసీమ పోరాట సమితి, తెలంగాణ ప్రజా సమితి ఈ విధంగా అనేక పేర్లతో సమితి నాయకత్వాన ఉద్యమం చేపట్టే ఉద్యమకారుడు ఏదైనా ఉద్యోగం లభించినట్లయితే ఆ ఉద్యోగాన్ని అనుభవిస్తున్నాడు. కాని వారికి హోదా వచ్చిన తర్వాత ఆ ఉద్యమాన్ని కొనసాగించడానికి ప్రయత్నించరు. పలు నినాదాలు వస్తున్నాయి. ఇందాక హౌస్‌లో దామోదరరెడ్డి గారు స్లోగన్‌తో సహా జైతెలంగాణ అని కూర్చున్నారు. ఈ నినాదాలు పెరగకుండా ముఖ్యమంత్రిగారు తక్షణ చర్యలు చేపట్టాలి.

**(ఆ) జోనల్ సిస్టం రద్దు చేయాలి : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనసభలో కే.సి.ఆర్ (18.07.1996)**

"ఈ ఉద్యోగులుకు సంబంధించి అధ్యక్ష్యా! సిక్స్ పాయింట్ ఫార్ములాలు, తర్వాత జోనల్ సిస్టంలు పెట్టుకొని మనం కొంచెం దెబ్బతింటున్నాము అధ్యక్ష్యా! ఎక్కడైనా ప్రాజెక్టు కింద స్టాఫ్ మిగిలిపోతే వారిని రాష్ట్రంలో ఏ మూలలోనైనా సరే వాడుకోవడానికి ప్రభుత్వానికి వెసలుబాటు ఉండాలి అధ్యక్ష్యా! కానీ అటువంటి విధానం లేదు. కొన్ని మనకుగా మనం విధించుకున్న ఆంక్షల వల్ల, నిబంధనలవల్ల, జోనల్ సిస్టం వల్ల, సిక్స్ పాయింట్ ఫార్ములా వల్ల ఆ సిబ్బందిని మనం వినియోగించుకోలేకపోతున్నాము....... ప్రభుత్వం డైనమిక్‌గా ముప్ కావాలని చెప్పి అవసరమైనప్పుడు నాయకులతో, ఆయా ప్రాంతాల ప్రజాప్రతినిధులతోగాని, ఉద్యోగ సంఘాలతో చర్చించి ఈ జోనల్ సిస్టంలను, మనకి అవరోధంగా ఉన్న విషయాలను తొలగించుకొనే ప్రయత్నాలకు శ్రీకారం చుట్టాలని చెప్పి ఈ సందర్భంగా మీకు మనవి చేస్తున్నా అధ్యక్ష్యా!"

## (ఇ) ఒకప్పుడు తెలంగాణవాదిని-ఇప్పుడు సమైక్యవాదిని : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనసభలో నాగం జనార్ధనరెడ్డి (22.08.1988)

"ఆనాడు దురదృష్టం కొద్దీ కాంగ్రెస్ నాయకులు ఈ ఉద్యమంలో చేరి దాదాపు 350 మందిని పొట్టన పెట్టుకొని సాధించింది ఏమిటంటే ఈ సుధాకరరావుగారు కాని, లేక కీర్తిశేషులు రాజారాం గారు కాని, మదన్ మోహన్ గారు గానీ మంత్రులయ్యారు. చెన్నారెడ్డి గారు ముఖ్యమంత్రి అయ్యారు. కాని మేము మాత్రం రెండున్నర సంవత్సరాలు విద్యను పోగొట్టుకొని జైలుకు వెళ్లాం. లాఠీ దెబ్బలు తిన్నాం. దాని తర్వాత కూడా ఈ రోజు తెలంగాణ గురించి ఈ రకంగా చర్చ రావడం బాధాకరంగా ఉంది..... ఆంధ్ర రాష్ట్రం సమైక్యంగా ఉన్నప్పుడే ప్రగతి ఉంటుందని విశ్వసిస్తున్నాను".

## (ఈ) కోస్తా మహానుభావులే మాకు చదువు నేర్పారు : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనసభలో దేవేందర్ గౌడ్ (17.05.2005)

"మా పరిస్థితి ఎలా ఉండేదంటే మాకు చదువు నేర్పేవారే లేకుండా పోయారు. నిజానికి నేను చెబుతున్నాను. నిజమైన హృదయంతో చెబుతున్నాను. కోస్తా ప్రాంతం నుంచి వచ్చిన మహానుభావులే మాకు చదువు నేర్పారు. నాకు తెలిసిన ఉపాధ్యాయుడు ఉన్నాడు. ఆయనకు పాదాభివందనం చేయాలి. రెండు పూటలా తిండిలేకుండా ఉపాధ్యాయులు ఎక్కడినుంచో కాకినాడ, గుంటూరు నుంచి ఇక్కడికి వచ్చి మాకు చదువులు నేర్పారు ఇక్కడ ఉండే మహానుభావులు మాకు చదువు నేర్పలేదు. ఆ రోజు రాజకీయ నాయకత్వంలో ఉన్న పెద్దలు వీళ్ళకు చదువు చెప్పాలని ఏనాడైనా మానవత్వంతో ఆలోచన చేసారా? అని అడుగుతున్నాను. కోస్టల్ ఏరియాకి వెళితే అక్కడ ఊరికిగాని కొన్ని ఊర్లకు కలిపిగాని మెమోరియల్ స్కూల్స్ ఉండటం మనకు అక్కడక్కడ కనపడతాయి. వాళ్ళ పెద్దల పేరుతో స్కూల్స్ పెట్టి అక్కడి ప్రజలకు చదువు నేర్పాలనే తపన అక్కడి రాజకీయ నాయకత్వానికి ఉంది. ఇక్కడి రాజకీయ నాయకత్వానికి ఏమి రోగం అధ్యక్షా?"...

### (ఉ) ముసలివాళ్ళకి విడాకులు ఇప్పిస్తారా? : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనసభలో కడియం శ్రీహరి

నెహ్రూ చెప్పి ఉంటారు. నాకు తెలియదు..... 1956లో పెళ్లి జరిగితే అప్పుడున్న అత్త ఎవరు అధ్యక్షా? ఇప్పుడు 2003లో ఉన్నాము. దాదాపు 47 సంవత్సరాలు జరిగిపోయింది. వాళ్ళే కదా అధ్యక్షా అత్తలు. 1956లో నవదంపతులైనవారికి పిల్లలు పుట్టారు. మనవల్లూ పుట్టారు. ఇప్పుడు సమస్యలు విడాకులు అని వారు అంటున్నారు. కాంగ్రెస్ పార్టీ పాలసి ఏమిటి అధ్యక్షా? ముసలివారికి విడాకులు ఇప్పిస్తారా? ఆ ముసలివారికి రాజశేఖర రెడ్డి మామగా ఉంటారా? ఇది ఏమిటి అధ్యక్షా?

### ఆఖర్లో మా మాట:

వేర్పాటువాదులు పదే పదే ప్రచారం చేస్తున్న పచ్చి అబద్ధం ఇంకొకటి ఉంది. అదేమంటే నెహ్రూ "తుంటరి పిల్లవాడికి అమాయకపు పిల్లనిచ్చి పెళ్ళి చేస్తున్నాం. అవసరమైతే వీళ్ళు ఎప్పుడైనా విడాకులు తీసుకోవచ్చు" అని అన్నారని చెపుతూ ఉంటారు. నిజానికి నాడు ప్రధాని అలా అననేలేదు. ఆయన నిజామాబాద్ సభలో 5-3-1956న చేసిన ప్రసంగ పూర్తి పాఠం అందుబాటులో ఉన్నది. మా విశాలాంధ్ర మహాసభ వెబ్‌సైట్‌లో **(www.visalandhra.org)** అది చూస్తే నెహ్రూజీ అలా అనలేదన్న నిజం నిర్ధారణ అవుతుంది.

విశాలాంధ్రోద్యమం న్యాయమైనది. సహజమైనది. దానిని నేను హృదయ పూర్వకంగా బలపరుస్తున్నాను.

– స్వామి రామానంద తీర్థ

హైదరాబాదును విడగొట్టిన తర్వాత తెలుగు ప్రాంతమంతా ఏకరాష్ట్రంగా వుండాలనే 1946 నుంచీ కూడా అభిప్రాయపడుతున్నాము.

– శ్రీ బూర్గుల రామక్రిష్ణారావు

ఆంధ్ర అను పదము పుట్టిననాటి నుండి నేటి వరకు, ఒక భాష అను అర్థమే ఇచ్చుచు వచ్చినది. ఆంధ్ర అను పదము కులమును తెలుపదు. వర్ణముకు వర్తించదు. మతమునకు సంబధించదు. ఆంధ్రులు అంటే తెలుగు మాట్లాడు వారు. అట్టి ఆంధ్ర పదమునకు మనము కొత్త అర్థము ఇచ్చుటకు ఏమాత్రం అధికారము లేని వారము.

– శ్రీ సురవరం ప్రతాపరెడ్డి

విశాలాంధ్ర ఏర్పడితే చాలా సంతోషిస్తాను

– పండిట్ నెహ్రూ

ప్రత్యేక రాష్ట్ర నినాదం తెలంగాణ ప్రయోజనాలకు మంచిది కాదు

– శ్రీ మాడపాటి హనుమంతరావు

వీర తెలంగాణ నాది. వేరు తెలంగాణ కాదు
చీలికవాదం తెలంగాణ ప్రయోజనాలకే హానికరం

– శ్రీ రావి నారాయణరెడ్డి

ఇలాంటి విషయాల్లో భావోద్వేగాల ఆధారంగా వెనక్కి తీసుకోలేని నిర్ణయాలు తీసుకోరాదు. నిదానంగా, సమష్టిగా విశాల దేశ ప్రయోజనాల కోణంలో ఆలోచించాలి. తగు పరిష్కారం కనుగొనాలి... చిన్న రాష్ట్రాలు ఏర్పాటు చేస్తూపోతే అది ఎక్కడికి దారితీస్తుందో తెలుసా? గతంలో ఉన్న రాచరిక సంస్థానాలన్నింటినీ పునరుద్ధరించాలా... బౌద్ధయుగం నుండి కూడా తెలుగు ప్రజలకు ఒక విశిష్ట ఉమ్మడి సంస్కృతి ఉంటూ వచ్చింది... భాషా ప్రయుక్త రాష్ట్రాల విధానం శాస్త్రీయమైనది. తార్కికమైనది. తాత్కాలిక ఉద్రేకాలతో దీనితో ఆడుకోరాదు...

– శ్రీమతి ఇందిరా గాంధీ

ఆంధ్రదేశం ప్రజల భవిష్యత్తు దృష్ట్యా, భారతదేశ భవిష్యత్తు దృష్ట్యా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విచ్ఛిత్తి మంచిది కాదు

– శ్రీ పి.వి.నరసింహారావు